## సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ పరీక్షకు శిక్షణా తరగతులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ పరీక్ష 2025కు కోచింగ్ తరగతులు జూలై 18 నుంచి మార్చి 18 వరకు టిజిబిసిఈఎస్‌డిటిసి (టిజిబిసి,స్టడి సర్కిల్) లక్ష్మీనగర్ కాలనీ,సైదాబాద్,హైదరాబాద్ 500059లో ప్రారంభమవుతాయి.150 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వనుండగా,అందులో 100మందికి గాను జూలై 7న నిర్వహించే ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ప్రతి భావంతులైన విద్యార్థులను ఎంపిక చేస్తారు.మరో 50మంది అభ్యర్థులను ఇంతకు ముందు యుపిఎస్‌సి వారు నిర్వహించిన సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారిని తీసుకొనబడును,వారు సంబంధిత పత్రాలతో జూలై3 లోగా నేరుగా టిజిబిసిఈఎస్‌టిసి (టిజి,బిసి స్టడి సర్కిల్) లక్ష్మీనగర్ కాలనీ,సైదాబాద్,హైదరాబాద్-500059 దరఖాస్తును సమర్పించాలని ప్రవేశం పొందిన అభ్యర్థులకు లాడ్జింగ్ భోజన,రవాణా ప్రయోజనం కోసం నెలకు రూ.5000 మరియు రూ.5000లను బుక్ ఫండ్ నిమిత్తం ఒక్కసారి ఇవ్వబడును గ్రంథాలయ సదుపాయం కూడా కల్పించారు. కావున ఆసక్తి గల అర్హులైన అభ్యర్థుల నుండి 100 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చయడం కొరకు ఈనెల 19 నుంచి జూలై 3వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు అప్‌లోడ్ చేయాలని మరిన్ని వివరాలకు 040-24071178 నంబరును సంప్రదించవలసిందిగా జిల్లా కలెక్టర్ కోరారు.




## పార్కు స్థలాన్ని కాపాడాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**మేడ్చల్, జూన్ 27. ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపాలిటిలోని సత్యనగర్ కాలనీలో కబ్జాకు గురైన పార్కు స్థలాన్ని కాపాడాలని కోరుతూ ఆ కాలనీ వాసులు గురువారం కమిషనర్ నాగిరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. కాలనీలో ఉన్న 2 వేల గజాల పార్కు స్థలాన్ని కొంతమంది రియల్టర్లు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని వినతిలో పేర్కొన్నారు. సర్వే చేయించి తమ పార్కును కాపాడాలని ఈ సందర్భంగా వారు మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్ నాగారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న సత్యనగర్ కాలనీ వాసులు

## అనారోగ్యంతో తెలంగాణ ఉద్యమకారుడు పర్శరాములు మృతి

**శామీర్‌పేట, జూన్ 27, ప్రభాతవార్త** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఎం.పర్శరాములు (దేవరయాంజాల్) అనారోగ్యంతో ఉండి మృతిచెందారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌కు చెందిన ఎం.పర్శరాములు (35) అనారోగ్యంతో ఉంటూ మృతి చెందారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో పర్శరాములు కీలకంగ పాల్గొని గుర్తింపును పొందారు. ఉద్యమకారుడు పర్శరాములు మృతిపట్ల పార్టీలకు అతీతంగ పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, యువకులు అందరు కూడ పాల్గొని ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గత కొన్నాళ్లుగా ఆయన అనారోగ్యంతో ఉన్నట్లు ఆరోగ్య పరిస్థితి క్షీణించటంతో మృతిచెందారని అన్నారు. తెలంగాణ మలి ఉద్యమంలో పాల్గొన్న స్మృతులను పలువురు స్మరించుకుని ప్రగాఢ సంతాపంను తెలియజేశారు. బాధితకుటుంబానికి ప్రగాఢ సానుబూతిని తెలియజేశారు.

## కలెక్టరేట్‌లో నేడు నిరుద్యోగులకు జాబ్‌మేళా

**జిల్లా ఉపాధి కల్పనా అధికారి నిర్మల**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 27, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ఉపాధి కల్పన కార్యాలయంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించటానికి శుక్రవారం జాబ్ మేళా జరుగుతుందని మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.వై. నిర్మల పేర్కొన్నారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జాబ్ మేళా జరుగుతుందని అన్నారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ చదివిన నిరుద్యోగులు జాబ్‌మేళాలలో పాల్గొనచ్చుని అన్నారు. ప్రైవేట్ కంపెనీలలో వివిధ రకాల పోస్టులకు ఇంటర్వ్యూలు జరగనున్నట్లు ఆమె తెలిపారు. కంపెనీల హెచ్‌ఆర్ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని అన్నారు. మరిన్ని వివరాలకు 7386809422ఫోన్ నెంబర్‌లో సంప్రదించవచ్చని ఆమె సూచించారు. మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన నిరుద్యోగయువతీ,యువకులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## మల్లేశ్‌కు ఉత్తమ పరిశోధన పురస్కారం


అవార్డు అందుకుంటున్న మల్లేశ

**ఘట్‌కేసర్, జూన్ 27, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయం మేనేజ్‌మెంట్ సహాయ ప్రొఫెసర్ డాక్టర్ చెన్నకేశ్ మల్లేశకు ఉత్తమ పరిశోధనా పత్రం అవార్డు లభించింది. మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో జరిగిన తెలంగాణ కమెరె అసోసియేషన్ (టీసీఏ) జాతీయ స్థాయి కాన్ఫరెన్స్ 5 వ వార్షిక సమావేశంలో ఆయన పాల్గొని తన ప్రతిభను కనబరిచారు. ఏఐని ఉపయోగించి బ్యాంకింగ్ డిజిటల్ ఫ్రాడ్ డిటెక్షన్, ప్రివెన్షన్‌పై మల్లేశ సమర్పించిన అంశానికి ఉత్తమ పరిశోధనా పత్రం అవార్డును అందుకున్నారు. విశ్వనాథ్ ప్రాజెక్ట్స్ సీఎండి శివకుమార్, ప్రొఫెసర్ డి.చెన్నప్ప, ప్రొఫెసర్ పి.పురుషోత్తంరావు, ఎస్‌బిఐ ప్రాంతీయ మేనేజర్ అలీముద్దిన్, కాన్ఫరెన్ ్స కార్యదర్శి ప్రొఫెసర్ రవి ఆకుల చేతుల మీదుగా మల్లేశ అవార్డు అందుకున్నారు.

## పీర్ల మసీదుల పునఃనిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

**మైనార్టీ నాయకులు ఎస్.ఎం.గౌసన్**


కడా ప్రత్యేకాధికారికి వినతిపత్రాన్ని అందిస్తున్న మైనార్టీ నాయకులు

**కొడంగల్,జూన్ 27ప్రభాతవార్త** కొడంగల్ పట్టణంలో శిధిలావస్థకు చేరుకున్న నేలమట్టమైన పీర్ల మసీదుల పునఃనిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరీ చేయాలని కొడంగల్ మైనార్టీ నాయకులు,మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం.గౌసన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అద్యక్షులు ఆసీఫ్‌ఖాన్‌లు కోరారు.ఈమేరకు వారు గురువారం కొడంగల్ పట్టణంలోని కడా కార్యాలయంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మొహర్రం పండుగ సందర్భంగా పీర్లను ప్రతిష్టించే మసీదులు శిధిలావస్థకు చేరుకున్నాయని తెలిపారు.కొడంగల్ పట్టణంలో 11 పీర్ల మసీదులు ఉండగా అందులో నాలుగు మసీదులు కూలిపోవడం జరిగిందన్నారు.కూలిపోయిన నాలుగు మసీదుల పునఃనిర్మాణానికి గాను రూ.20లక్షలు ఖర్చు అవుతుందన్నారు. నాలుగు మసీదుల పునఃనిర్మాణంతో పాటు మిగిలిన ఏడు మసీదులకు గాను చిన్నచిన్న మరమ్మత్తుల నిమిత్తం ప్రభుత్వం నిధులు మంజూరీ చేయాలన్నారు.ఈ సం దర్భంగా మైనార్టీ నాయకులు సయ్యద్ ఇసాక్‌పాషా,ఎండీ. అబ్దుల్, ఎండీ.జావిద్,షేక్ రుమాన్,ఎండీ. రిజ్వాన్,షేక్ ఆదిల్ తదితరులు ఉన్నారు.

# ఆహ్లాదకర వాతావరణంలో పిల్లలకు విద్యా బోధన


పాఠశాలలో తాగునీరును పరిశీలిస్తున్న కలెక్టర్

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలకు విద్యా బోధనా చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.గురువారం జిల్లాలో మున్సిపాలిటీ పరిధిలో ఉండే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శివారెడ్డి పెట్,యుపిఎస్ ఉర్దూ మీడియం స్కూల్,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యెన్నెపల్లి,అంగన్‌వాడీ కేంద్రం-1 ,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వికారాబాద్, ఎంపిపిఎస్ పాఠశాలలను కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....పరిసరాలు బాగుండి, సరిఅయిన విద్యాబోధనా ఉంటేనే పిల్లలు బాగా చదువు కోగలుగుతారని అన్నారు.అంగన్‌వాడీ కేంద్రం ప్రాథమిక పాఠశాలల నుండి పిల్లలకు ఇంగ్లీష్‌లో రాయడం,చదవడం నేర్పించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రం పిల్లలతో ఇంగ్లీష్ పోయమ్స్,ఎబిసిడిలు చదివించారు.పిల్లలకు నోట్ బుక్స్,పెన్నులు అందజేశారు.అన్ని స్కూల్స్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద చేపట్టిన పనులను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద చేపట్టిన పనులకు ఇప్పటి వరకు వచ్చిన బడ్జెట్‌లో చేసిన పనులను పరిశీలించారు. బడ్జెట్ ఎంత వచ్చింది,ఏమేమి పనులు చేశారు.వివరాలు అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనలో భాగంగా పాఠశాలలో చేపట్టిన తాగు నీరు, టాయిలెట్స్,మైనర్ మేజర్ రిపేర్లు,బాలికల కోసం టాయిలెట్స్,విద్యుద్దీకరణ పనులు ఇప్పటివరకు ఎన్ని పూర్తయినవి, ఇంకా ఎన్ని చేపట్టవలసి ఉన్నవి,ఇప్పటి వరకు ఎన్ని పనులు పూర్తి చేశారు.ఇంకా చేయాల్సిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ క్లాసు రూమ్స్,టాయిలెట్స్, రన్నింగ్ వాటర్, కిచెన్ షెడ్, తాగునీరు, ఎలక్ట్రిసిటి,ఫాన్స్,లైట్స్ అన్నింటిని పరిశీలించారు. మిషన్ భగీరథ వాటర్ సప్లమ్ పైపు లైన్లను పరిశీలించారు.

ప్రతి ఒక స్కూల్ బిల్డింగ్‌లపై భాగంలో నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని ఉన్న పేమెంట్‌లోనే ఇంకా చేయాల్సిన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.కలెక్టర్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్,మండల విద్యాధికారి బాబు సింగ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనంత రెడ్డి,యునూష్, శ్రీశైలం, అధికారులు,తదితరులు ఉన్నారు.

# మహేశ్ హత్య కేసులో మరో ఇద్దరు నిందితుల రిమాండ్



పోలీసులు రిమాండ్‌కు పంపిన నిందితులు శ్రీరాములు, రాజు

**ఘట్‌కేసర్, జూన్ 27, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో హత్యకు గురైన మాజీ ఎంపిటిసి గడ్డం మహేశ్ కేసులో మరో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపారు. మహేశ్ హత్య కేసులో మొత్తం ఆరుగురు నిందితులకు గాను ఈనెల 24న నలుగురు నిందితులకు పోలీసులు రిమాండ్ చేయగా గురువారం మరో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేశారు. ఘట్‌కేసర్‌లో ఈనెల 15న అదృశ్యమైన గడ్డం మహేశ్ దారుణ హత్యకు గురైన సంగతి విధితమే. ఘట్‌కేసర్ అంబేద్కర్‌నగర్‌కు చెందిన అనిగల్ల శ్రీనివాస్ అలియాస్ చిన్న, కడుపొల్ల ప్రవీణ్‌లు ప్లాట్ వివాదంతో మహేశ్‌పై కక్ష్యతో బైపాస్ రహదారి సర్వీస్ రోడ్డు దగ్గర ఉన్న రియల్‌ఎస్టేల్ కార్యాలయంలో కర్రలతో కొట్టి చంపి కొండాపూర్ సమీపంలోని డంపింగ్‌యార్డులో బొంద తీసి శవాన్ని పాతిపెట్టారు. ప్రధాన నిందితుడు శ్రీనివాస్‌కు హతుడు గడ్డం మహేశ్‌కు మద్య ప్లాట్ వివాదం ఉండగా ఒక క్రిమినల్ కేసు, సివిల్‌కేసు కూడా శ్రీనివా స్‌పై పెట్టారు. ఈవిషయమై కేసు కోర్టులో విచారణకు రాగా శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహానికి గురై ఎలాగైనా మహేశ్‌ను అంతం చేయాలని కడుపొల్ల ప్రవీణ్‌తో కలిసి హత్య చేశారు. స్థల వివాదంపై రాజీ కోసం చర్చించుకుందాం ఆఫీస్‌కు

**బంగారు గొలుసు, ఉంగరం, ఫోన్ స్వాధీనం**


రావాలని శ్రీనివాస్ ఈనెల 14న మహేశ్‌కు పోన్ చేయగా 15న ఉదయం వస్తానని చెప్పాడు. పథకం ప్రకారం శ్రీనివాస్, ప్రవీణ్‌లు మహేశ్ రాగానే కంట్లో కారం చల్లి కర్రలతో తలపై కొట్టి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేశారు. ఆఫీస్ మూసి వెళ్లిన శ్రీనివాస్, ప్రవీణ్‌లు తిరిగి రాత్రి సమయంలో వచ్చి శవాన్ని పూడ్చిపెట్టాలని నిర్ణయించుకొని కడుపొల్ల శ్రీరాములు, తోక రాజులను సహాయం కోరగా వారు అంగీకరించారు. మహేశ్ శవాన్ని కారులో ఎక్కించి డంపింగ్‌యార్డు వద్దకు తీసుకువెళ్లారు. గుంత తవ్వడానికి జేసీబిని పంపాలని కడుపొల్ల నరేశ్‌ను కోరగా బీహార్‌కు చెందిన డ్రైవర్ సోహన్‌తో జేసీబీని పంపించారు. శ్రీనివాస్, శ్రీరాములు ఇద్దరు కలిసి బైక్‌పై వెళ్లి జేసీబీ సహాయంతో డంపింగ్‌యార్డులో గుంత తవ్వించారు. నలుగురు కలిసి మహేశ్ శవాన్ని గుంతలో వేసి పాతి పెట్టారు. ఘట్‌కేసర్ పోలీసులు ఆధారాల కోసం క్లూస్ టీం లను రప్పించి పాతిపెట్టిన శవాన్ని వెలికితీశారు. ఈకేసులో శ్రీనివాస్, ప్రవీణ్‌లతో పాటు జేసీబీ పంపించిన నరేశ్, డ్రైవర్ సోహన్‌లను ఈనెల 24న అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేశారు. శవాన్ని పాతిపెట్టడానికి సహకరించిన ఎన్‌ఎఫ్‌సీనగర్‌కు చెందిన కడుపొల్ల శ్రీరాములు (44), అంబేద్కర్‌నగర్‌కు చెందిన తోక రాజు (23)లు పరారీలో ఉండగా పోలీసులు గాలిస్తుండగా బుధవారం రాత్రి 9 గంటల సమయంలో ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో ఉన్నట్లు సమాచారం రావడంతో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా మహేశ్‌ను చంపిన శ్రీనివాస్, ప్రవీణ్‌లకు సహకరించినట్లు ఒప్పుకున్నారు. హతుడు మహేశ్‌కు చెందిన బంగారు గొలుసు, ఉంగరం, ఒక సెల్ పోన్ స్వాధీనం చేసుకున్నామని, ఈమేరకు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఘట్‌కేసర్ సీఐ సైదులు తెలిపారు.

# పర్యావరణ అనుమతుల కోసం ప్రజాభిప్రాయసేకరణ

**ప్రజాభిప్రాయం మేరకు మైనింగ్ నిలిపివేయాలి**

**రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు సత్యనారాయణరెడ్డి**

**చేవెళ్ల, జూన్ 27 ప్రభాతవార్త :** పర్యావరణానికి, ప్రజలకు,జీవకోటికవ హాని కలిగించే మైనింగ్ తవ్వకాలకు అనుమతులు వద్దని గ్రామసభ ద్వారా గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మాణాన్ని పరిగణంలోకి తీసుకుని మైనింగ్ అనుమతులు ఇవ్వవద్దని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణరెడ్డి అన్నారు. చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామంలో గురువారం ఎస్ఆర్ మినరల్స్ వాటర్స్ సంస్థ మైనింగ్ తవ్వకాల కోసం అనుమతులు కావాలని కోరడంతో పర్యావరణ అనుమతులకోసం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ పొల్యూషన్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీవాత్సవ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల ఆర్డీవో సాయిరాం,తహసీల్దార్ క్రిష్ణయ్య, ఎంపిడివో హిమబింధు, పలు ఎన్‌జీవోలు, గ్రామస్తులు,రైతుల సమక్షంలో జరిగింది. చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామ సమీపంలో ఉన్న పంచలింగాల గుట్టపై గత కొంతకాలంగా జరుగుతున్న ఎస్ఆర్ మినరల్స్ మైనింగ్ తవ్వకాలతో ఎంతో నష్టం జరిగిందని ఇక మీదట ఇక్కడ మైనింగ్ అనుమతులు వద్దని గ్రామస్తులు కోరుకుంటున్నట్లు సత్యనారాయణరెడ్డి తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణలో కూడా వారు ఇదే అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పడమే కాకుండా గ్రామ సభలో ఏకగ్రీవంగా తీర్మాణం చేసుకున్నట్లు తెలిపారని చెప్పారు.


అంతారంలో ప్రజాభిప్రాయ సేకరణలో ఆర్డీవో సాయిరాంకు ప్రజాభిప్రాయ పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ప్రజాభిప్రాయ సేకరణను పొల్యూషన్ బోర్డు దృష్టికి తీసుకెళ్లి ఎక్కడ ప్రజలకు జరుగుతున్న నష్టంపై కోర్టుకు వెళ్లనున్నట్లు తెలిపారు. ఎస్ఆర్ మినరల్స్ యాజమాన్యం ఇక్కఐ ప్రజలు, రైతులపై దౌర్జన్యంగా కూడా వేసినట్లు ప్రజలు చెబుతున్నారని వాపోయారు. గతంలో ఎలా ఈ మైనింగ్‌కు అనుమతులు ఇచ్చారో తెలియదు. ప్రజలు అప్పుడు కూడా వద్దని చూపిన ప్రజాభిప్రాయం పరిగణలోకి తీసుకోలేదని ప్రజలు వాపోతున్నారన్నారు.

# నగల వ్యాపారి కేసులో పోలీసుల జాప్యం

**15 రోజులైనా ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంపై అనుమానాలు**

**వికారాబాద్/ధారూరు, జూన్ 27, ప్రభాతవార్త:** ఓ నగల వ్యాపారి కేసు ధారూరు పోలీస్‌స్టేషన్‌లో నత్తనడకన కొనసాగుతుంది. బాధితులు ఫిర్యాదు చేసి 15 రోజులు గడుస్తున్నప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంతో స్థానిక పోలీసులపై బాధితులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నగల వ్యాపారికే పోలీసులు వత్తాసు పలుకుతున్నారంటూ బాధితులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తితే..గుజరాత్ రాష్ట్రానికి చెందిన దీపక్ వైష్ణవ్ గత కొన్ని సంవత్సరాల క్రితం వ్యాపార నిమిత్తం వచ్చి ధారూరు మండల కేంద్రంలో స్థిరపడ్డారు. ధారూరు మండల కేంద్రంలో శ్రీరామ్ జ్యువలరీ దుకాణం నడుపుకొంటూ పాన్ బ్రోకర్‌గా వ్యవహరిస్తున్నాడు. మండల కేంద్రంలోనే అద్దె ఇల్లు తీసుకుని కుటుంబ సమేతంగా నివాసం ఉంటున్నాడు. దీపక్ వైష్ణవ్ బంగారు ఆభరణాలు అమ్మటంతో పాటు, బంగారు ఆభరణాలను తాకట్టుగా పెట్టుకుని డబ్బులు ఇచ్చేవాడు. కొత్త బంగారు ఆభరణాలు చేయించుకునే వారు అడ్వాన్సుగా సైతం డబ్బులు ఇచ్చేవారు. ధారూరు మండలవాసులకు దీపక్ వైష్ణవ్ నమ్మకస్తుడిగా వ్యవహరించి కోట్ల రూపాయలు టర్నోవర్ చేసేవాడు. గత కొన్ని రోజుల క్రితం సదరు వ్యాపారి దీపక్ వైష్ణవ్ తిరుపతికి వెళ్తానని చెప్పి ఉడాయించే ప్రయత్నం చేశాడు. దీంతో బాధితులు సదరు వ్యాపారి కనిపించకపోవడంతో ఈ నెల 11న ధారూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగంలోకి దిగి వ్యాపారి దీపక్ వైష్ణవ్‌ను వెతికి ధారూరు పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు. ఈ విషయం తెలుసుకున్న బాధితులు ఒక్కసారిగా పోలీస్‌స్టేషన్ వద్దకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. 60 మంది బాధితులకు సంబంధించిన తనకా పెట్టిన బంగారు ఆభరణాలను దీపక్ వైష్ణవ్ తో మాట్లాడి బాధితులకు పోలీసులు ఇప్పించారు. కొత్త బంగారు ఆభరణాల కోసం అడ్వాన్సుగా ఇచ్చిన మరి



కొంతమంది బాధితులకు మాత్రం పోలీసులు ఇప్పటికీ న్యాయం చేయలేక పోయారు. దాదాపు 15 రోజులు గడుస్తున్న ఇప్పటికీ వ్యాపారి వద్ద నుంచి డబ్బులు ఇప్పించకపోగా, కనీసం దీపక్ వైష్ణవ్ పై పోలీసులు ఎఫ్ఆర్ సైతం నమోదు చేయకపోవడంపై పోలీసుల తీరుపై బాధితులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సదరు వ్యాపారి దీపక్ వైష్ణవ్ పై కేసు నమోదు చేయడంతో పాటు తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. వ్యాపారి పై ఎందుకు కేసు నమోదు చేయలేదని పోలీసులను వివరణ కోరగా..కేసు నమోదు చేస్తే డబ్బులు రికవరీ చేయడం ఇబ్బందికరంగా ఉంటుందని, బాధితులకు డబ్బులు ఇవ్వని పక్షంలో వ్యాపారిపై కేసు నమోదు చేస్తామని ధారూరు పోలీసులు తెలిపారు. వ్యాపారి బాధితులకు టోకర పెట్టదలుచుకున్న వివరాలు సైతం పోలీసులు గోప్యంగా ఉంచడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. బాధితులకు సంబంధించి దాదాపు రూ.6 కోట్ల విలువ గల బంగారు ఆభరణాలు, డబ్బులు రావాల్సి ఉందని బాధితులు తెలుపగా, పోలీసులు మాత్రం కేవలం రూ.45 లక్షలు మాత్రమే వ్యాపారి ఇచ్చేది ఉందంటూ స్పష్టంత లేని సమాధానాలు ఇస్తున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు చొరవ తీసుకుని తగు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# 29న జిల్లా స్థాయిలో ప్రవేశాలకు పోటీలు

**28కు బదులుగా 29న విద్యార్థులకు పోటీలు**

**మేడ్చల్ జిల్లా యువజన,క్రీడల అధికారి జి.వి.గోపాల్‌రావు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 27, ప్రభాతవార్త**

ఈ నెల 29వ తేదీన హకీంపేట్‌లోని తెలంగాణ స్పోర్ట్సు స్కూల్‌లో విద్యార్థుల ఎంపికకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా యువజన,క్రీడల అధికారి జి.వి.గోపాల్‌రావు తెలిపారు. అయితే 28న జరగాల్సిన జిల్లా స్థాయి పోటీలు అనివార్య కారణాల వల్ల 29న శనివారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని హకీంపేట్ తెలంగాణ స్పోర్ట్సు స్కూల్స్ పోటీలు నిర్వహించటానికి ఏర్పాట్లు చేశామన్నారు.విద్యార్థులు (బాలబా లికలు) నేరుగా కూడ పాల్గొనవచ్చున్నారు. అయితే తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి ప్రవేశాలకు మేడ్చల్ జిల్లాకు సంబంధించి 29వ తేదీన ఉదయం జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలకు అర్హత ఉన్న అభ్యర్థులు నేరుగా కూడ పాల్గొనవచ్చని అన్నారు.దీనిలో ఎత్తు,బరువు, ఫ్లైయింగ్ స్టార్జ్, బ్రాడ్‌జంప్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటి టెస్ట్, షెటిల్, పరుగు, మెడిసిన్, బాల్‌త్రో, 800మీటర్ల పరుగు, మెడికల్ టెస్ట్ అంశాలలో పోటీలు నిర్వహించటం జరుగుతుం దన్నారు. జిల్లాకు చెందిన వారు 8నుంచి 9సంవత్సరాల లోపు వయస్సు ఉన్నవారు అర్హులని, అర్హత పత్రాలు కుల,వయస్సు, విద్యార్హత, మూడవతరగతి ప్రోగ్రస్ రిపోర్టు, ఇటీవల దిగిన ఐదు పాస్‌పోర్టుసైజ్ పోటోలు,ఆధార్‌కార్డు పత్రాలతో జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలని జిల్లా యువజన,క్రీడల అధికారి జి.వి.గోపాల్‌రావు పేర్కొన్నారు.

## సర్కారు బడుల్లో సౌకర్యాలు మెరుగుపరచాలి: శ్యామ్

**ఘట్‌కేసర్, జూన్ 27, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని ఎబీవీపీ రాష్ట్ర కార్యసమితి సభ్యులు అంకం శ్యామ్ కిరణ్ డిమాండ్ చేశారు. సర్కార్ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పి ంచాలని, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి ఘట్‌కేసర్ మండలంలో ప్రైవేటు పాఠశాలలు బంద్ పాటించాయని సర్కార్ పాఠశాలలు తెచి ఉండగా మూసి వేయింయి బంద్ విజయవంతం చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యసమితి సభ్యులు అంకం శ్యామ్‌కిరణ్ మాట్లాడుతూ సకాలంలో సర్కార్ బడుల్లో పాఠ్యపుస్తకాలు పంపిణీ జరగలేదని, ప్రైవేట్ పాఠశాలలలో లక్షల రుపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని పుస్తకాలు, యూనిఫామ్, బెల్ట్, టై, వంటివి అమ్ముతున్నారని అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మండలానికి ఒక విద్యాధికారి లేని పరిస్థితి నెలకొందని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని, డిఎస్‌సీ ద్వారా అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు స్కూళ్లలో 25 శాతం పేద విద్యార్థులకు కేటాయించాలని, ఫీజుల నియంత్రణ చట్టాని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర టెక్ సెల్ కన్వీనర్ సచిన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాను, ఆధిత్య, రఘు, అభి, కిరణ్‌కుమార తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**ఘట్‌కేసర్, జూన్ 27, ప్రభాతవార్త:** యువత భవిష్యత్తును కాపాడేందుకు మాదక ద్రవ్యాల నివారించాలని పోచారం ఐటీ కారిడార్ ఎస్ఐలు నాగేశ్వరరావు, శివకృష్ణలు పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ చెన్నకేశ్ మల్లేశ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పోచారం ఐటీసీ ఎస్ఐలు శివకృష్ణ, నాగేశ్వరరావులు హజరై మాట్లాడుతూ డ్రగ్ ్స వినియోగిస్తే జీవితం అంధకారం అవుతుందని ఆరోగ్యం చెడిపోయి భవష్యత్ నాశనం అవుతుందన్నారు. మాదక ద్రవ్యాల సరఫరా తగ్గించడంలో ప్రయత్నాలను మెరుగు పరిచేందుకు ప్రజలు సహకరించాలని, ప్రభుత్వం యంత్రాంగాన్ని కేంద్ర పారామిలిటరీ బలగాలతో కలిసి సాధ్యమైనదంతా చేస్తున్నప్పటికి సమర్థవంతమైన చర్య కోసం స్వచ్ఛంధ సంస్థల నుంచి క్రియాశీలక సహకారం ప్రతి ఒక్కరే అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పోలీసు కానిస్టేబుల్ ఎం.గోపి, ఎన్ఎస్ఎస్ యూనిట్-2 అధికారి పి.చిన్న శ్రీనివా స్‌రావు, యూనిట్-3 అధికారి టి.పురుషోత్తం, విభాగాల సమన్వయకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీట్ లీకేజీపై ఢిల్లీలో యూత్ కాంగ్రెస్ ఆందోళన

**ఘట్‌కేసర్, జూన్ 27, ప్రభాతవార్త:** నీట్ పరీక్షలో అవకతవకలపై ఢిల్లీలో యూత్ కాంగ్రెస్ నిర్వహించిన చలో పార్లమెంట్ ముట్టడిలో ఘట్‌కేసర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్ పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బివి.శ్రీనివాస్ పిలుపు మేరకు ఆయా రాష్ట్రాల నుంచి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఢిల్లీ వెళ్లారు. నీట్ పరీక్షలో అవకతవకలపై ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వహించగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి నేత ృత్వంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఆందోళనలో పాల్గొన్నారు. నీట్ కుంభకోణంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, గణేశ్‌రెడ్డి, పొన్నం తరుణ్‌గౌడ్, మేకల సాయికిరణ్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి, ఎలిమినేటి సురేశ్, హరీష్, మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్‌కుమార్ పాల్గొన్నారు.



జంతర్‌మంతర్ ధర్నాలో పాల్గొన్న వినోద్‌కుమార్

